APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శనివారం 11-01- 2025

## పోలీసులకు సంక్రాంతి కానుక

### 187మందికి ఎస్ఐలుగా ప్రమోషన్



హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: కానిస్టేబుల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. 1989, 1990 బ్యాచ్ లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. హైదరాబాద్ రీజియన్లోని 187 ఎఎస్‌లకు ఎస్ఐ గా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు డిజిపి జితేందర్ఆదేశాలతో ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్ ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు. ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

సంపుటి : 16 | సంచిక : 66 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 5 | వెల : రూ. 4 epaper.expresstelugudaily.com

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి

టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య

మరో అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిల పేర్లు వెల్లడి



హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. మిగతా 2లో..

## అనుమతి లేకుండా ర్యాలీ

### కెటిఆర్‌పై బంజారాహిల్స్ పోలీసుల కేసు



హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు బంజారాహిల్స్ పోలీసులు షాక్ ఇచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. గురువారం ఫార్ముల-ఈ కార్ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించిన మిగతా 2లో..



# ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు

ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాల కల్పన

ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం

ఆదివాసీలపై ఉద్యమ కేసులు తొలగించేందుకు చర్యలు

ఆదివాసీ సంఘాల నేతలతో సమావేశంలో సిఎం నిర్ణయం

హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధుల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు మిగతా 2లో..

## 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా

అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి

ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే

ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి

గ్రామసభలు నిర్వహించి పక్కాగా అమలు చేయాలి

అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు

కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం

యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వారదర్శనం



2లో

## మరుభూమిలా లాస్‌ఏంజిల్స్ నగరం

కాలి బూడిదైన పదివేల ఆవాసాలు

సందెట్లో సడేమియాలా లూటర్లు 20మంది అరెస్ట్

అగ్నికి ఆహుతైన అతిపెద్ద బన్నీ మ్యూజియం



2లో

## చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

ఉదయం వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని స్థితి

వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు



2లో

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఉచితాలదే పైచేయి!

### ఓటర్లను ఆకర్షించేందుకు దృష్టిసారించిన రాజకీయ పార్టీలు

ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్థిక సాయం లాంటి హామీలిస్తున్న ప్రధాన పార్టీలు

ఊపిరి సలపకుండా చేస్తున్న కాలుష్యంపై పట్టింపే లేదు

శాంతిభద్రతలు, మహిళల నేరాల ఊసే లేదు



2లో

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

ఫార్ముల రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు

700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా

కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



కరీంనగర్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా మిగతా 2లో..

## గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు

బ్రాండ్ ఎపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం

నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం

నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు



2లో




2లో

## దేశ నిర్మాణమే మా లక్ష్యం

చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?

ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా ప్రత్యేక పరిమితులా

గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు



2లో

# మరుభూమిలా లాస్‌ఏంజిల్స్ నగరం



**లాస్ ఏంజిల్స్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఒకప్పుడు సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. అక్కడ ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ఎవరైనా వదిలేసిన ఆస్తుల జోలికివస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయంలో ప్రజలను దోచుకునేవారు సిగ్గుపడాలని కౌంటీ సూపర్‌వైజర్ కాథరిన్ బెర్జర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అందుకే షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన బన్నీ మ్యూజియం ఈ కార్చిచ్చులో పూర్తిగా దగ్ధమైంది. ఇక్కడే అతిపెద్ద బన్నీ కలెక్షన్ ఉన్నట్లు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గతంలో స్థానం సంపాదించింది. దాదాపు 46,000 కుందేళ్ల రూపంలో ఉన్న వస్తువులు మంటల్లో కాలిపోయాయి. ఈ విషయాన్ని ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఇక అల్టడెనా ప్రాంతంలో నేడు 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు

చేరింది. మొత్తం 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానించడంతో భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకొన్నాయి. పాలిసాడ్స్‌లో దాదాపు 20 వేల ఎకరాలు, ఈటొన్స్ ÷ర్ 13,600 ఎకరాలు, కెన్నెత్స్ ÷ర్, 791 ఎకరాలు, సన్‌సెట్స్ ÷ర్ 60 ఎకరాలు, హుర్స్ట్స్ ÷ర్ 855 ఎకరాలను దహించేశాయి. ఇప్పటికే 1.80 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం చేసిన కార్చిచ్చు ఇదే. ఇప్పటివరకు అక్యూవెదర్ అంచనాల ప్రకారం నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12లక్షల కోట్లు)గా ఉంటుందని అంచనా వేసింది. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరగడం గమనార్హం. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ తెలిపారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని పేర్కొంది.

కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమా సంస్థ స్టేట్ ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది. ఆర్థిక వైఫల్యాలను నుంచి కాపాడుకోవడానికే ఇలా చేసినట్లు పేర్కొంది. తాజాగా ఇప్పుడు అదే ప్రాంతంలో కార్చిచ్చు దాదాపు 5,600 ఇళ్లను కాల్చేసింది. గత మూడేళ్లలో చాలా బీమా సంస్థలు ఈ ప్రాంతాల్లో కవరేజీని తగ్గించేశాయి. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు. ఓ పక్క వేల మంది అగ్నిమాపక సిబ్బంది అక్కడ మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నా.. గాలుల కారణంగా వ్యాప్తి తీవ్రంగానే ఉంటోంది. తరచూ తక్కువ వాటర్‌ప్రెజర్ కారణంగా నీటిని చిమ్మడంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఫైర్ హైడ్రాంట్స్‌లో కూడా నీరు వెంటనే ఖాళీ అవుతుండటం ఇక్కడి సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్ -అదిలాబాద్- కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది. అలాగే వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

# అనుమతి లేకుండా ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

సంగతి తెలిసిందే. అయితే విచారణ అనంతరం ఎటువంటి అనుమతి లేకుండా ఏసీబీ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ కేటీఆర్ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు సృష్టించారంటూ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కాగా, ఇప్పటికే ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు మెడకు చుట్టుకుని కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాజాగా మరో కేసు నమోదు అవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నారు.

# దేశ నిర్మాణమే మా లక్ష్యం

**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది. ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా.. ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదివాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా.. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం.. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా.. ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి.. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు.

# చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు యూపీ, పంజాబ్, జార?ండ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు.'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు. మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో 'ఉచితాలదే' పైచేయి!

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ.. ఓటర్లను ఆకర్షించేందుకు ఉచితాల వైపు రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. ఈ క్రమంలో ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా పోతోందని వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా దేశ రాజధానిని ఊపిరి సలపకుండా చేస్తున్న కాలుష్యం, శాంతిభద్రతలు, మహిళలపై నేరాలు వంటి సమస్యల గురించి ఊసెత్తడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్థిక సాయంతోపాటు ఇతర సంక్షేమ పథకాలతో ప్రధాన పార్టీలు పోటాపోటీగా హామీలు కురిపిస్తుండటం గమనార్హం.

### ఆప్ దూకుడు..

ఎన్నికల ప్రచారంలో 'రేవ్‌డీ పర్ చర్చా' పేరుతో ఉచితాలపై చర్చకు సిద్ధమంటోన్న ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ .. ఉచితంగా కరెంటు, వైద్యం, విద్య, మహిళలకు రవాణా వంటి వాటిని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన్ పేరుతో మహిళకు రూ.2100 ఆర్థిక సహాయాన్ని అందించే కొత్త పథకాన్ని తీసుకొస్తామని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వృద్ధులకు ఉచిత వైద్యం కోసం 'సంజీవని యోజన' అమలు చేస్తామన్నారు. సెక్యూరిటీ గార్డులను నియమించుకునేందుకు నివాస సంక్షేమ సంఘాలకు ఆర్థిక సాయాన్ని అందజేస్తామని కేజ్రీవాల్ తాజాగా హామీ ఇచ్చారు. మరో అడుగు ముందుకేసిన కాంగ్రెస్.. 'ప్యారీ దీదీ యోజన' పేరుతో మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించింది. జీవన్ రక్షా యోజన కింద రూ.25లక్షల బీమా కల్పిస్తామంటూ హామీలు కురిపిస్తోంది.

### అదే దారిలో కాషాయ పార్టీ..

ఒకప్పుడు ఉచితాలకు దూరమన్న భాజపా కూడా ఈ దారిలో నడిచేందుకు సిద్ధమవుతోంది. తాము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని స్వయంగా ప్రధాని మోడీ ఇటీవల స్పష్టం చేశారు. అంతేకాకుండా పార్టీ మేనిఫెస్టోలో 'ఉచిత' హామీలకు చోటు కల్పించేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం, ఇళ్లకు 300 యూనిట్లు.. ప్రార్థనా స్థలాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలన్న ప్రతిపాదనలు ఎన్నికల హామీల్లో పొందుపరచనున్నట్లు తెలుస్తోంది.

### సమస్యలు వెనక్కి..

ఉచితాలపై ప్రధాన రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రకటనలను ఢిల్లీ ఓటర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు. దిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యం ప్రస్తావనే లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నగరంలో అనేక ప్రాంతాలు నీటి కొరత ఎదుర్కొంటున్నాయి. యమునా నీటిలో అత్యధికంగా అమ్మోనియా స్థాయిలు ఉండటం, నీటిశుద్ధి కేంద్రాలు వాటిని సరిగ్గా శుద్ధి చేయడం లేదనే వాదన ఉంది. వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, గుంతల్లో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను ఉదహరిస్తున్నారు. మరోవైపు శాంతిభద్రతల సమస్య కూడా దేశ రాజధానిని వెంటాడుతోంది. మహిళలపై నేరాలు పెరగడంతోపాటు కొన్ని ముఠాలు అనేక దాడులకు పాల్పడుతున్న ఘటనలను ప్రస్తావిస్తున్నారు. ఈ క్రమంలో నగరాన్ని పీడిస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నగర వాసులు, సామాజిక వేత్తలు కోరుకుంటున్నారు.

# 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళు ్లగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

(మొదటిపేజీ తరువాయి)

అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

**గుంటూరు,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు.

భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేయాలి

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్రంలో 32 ఆదివాసీ గిరిజన తెగల సంక్షేమం,అభివృద్ధి, రక్షణ చట్టాల అమలు,విధివిధానాల రూపకల్పన, షెడ్యూల్ ప్రాంత హక్కులను కాపాడాలనే ఉద్దేశ్యంతో 1966 నవంబర్ 16న గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు.ఈ శాఖకు అనుబంధంగా గిరిజన ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్), గిరిజన సహకార సంస్థ (జిసిసి), గిరిజన సాంస్కృతిక, పరిశోదన, శిక్షణా సంస్థ (టిసిఆర్,అండ్.టిఐ), సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)లు గిరిజన ఇంజనీరింగ్ విభాగం, మైదాన ప్రాంత గిరిజనాభివృద్ధి సంస్థ (పిటిడిఎ), మాడా,క్లస్టర్ గ్రామాలతోపాటు గిరిజన గురుకుల సొసైటీలు పనిచేస్తున్నాయి.ఉన్నత లక్ష్యాల కోసం ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ శాఖ గతకొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అవుతూ వస్తున్నది.గిరిజన సంక్షేమ శాఖను గత ప్రభుత్వం నీరుకార్చగా ఈ ప్రభుత్వం సైతం అదే వైఖరిని కొనసాగిస్తున్నది.ఈ పరిణామం గిరిజనులు, గిరిజన సంఘాలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. సంస్థలో ఉన్నత అధికారుల మొదలు సాధారణ ఉద్యోగుల వరకు అలసత్వం,అవినీతి పెరిగిపోయింది. ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులను విడుదల చేయడంలో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నది.గత ప్రభుత్వ హయాంలో గిరిజనుల సంక్షేమం కొరకు ఖర్చు చేసిన బిల్లులను మేమెందుకు చెల్లించాలనే ఉద్దేశంతోనే బిల్లులను చెల్లించడం లేదనే అనుమానాలు కలుగుతున్నాయి. గత ప్రభుత్వ ఖర్చుల బిల్లులను విడుదల చేయకుండా పూర్తిగా రద్దు చేయాలని ఆర్థిక శాఖలోని కొంతమంది ఉన్నతాధికారులు వ్యాఖ్యానిస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయినా ఇంతవరకు పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం వలనా గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి పై తీవ్ర ప్రభావం పడుతోంది.గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు సైతం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి సకాలంలో బిల్లులు విడుదల చేయించుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు.సంస్థలో అన్ని విభాగాల్లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉన్నది.ఉన్న కొంత మందిలో కూడా డిప్యూటేషన్ పై కొనసాగుతున్నారు. గిరిజన కమిషనర్ ను ప్రత్యేకంగా నియమించకుండా గిరిజన ముఖ్య కార్యదర్శినే ఇన్చార్జిగా కొనసాగిస్తున్నది.ఇంతవరకు గిరిజన శాఖకు మంత్రిని ఏర్పాటు చేయకుండా గిరిజనులను అవమాన పరుస్తున్నది.గిరిజన మంత్రి,గిరిజన ఎమ్మెల్యేలతో రాజ్యాంగబద్ధంగా ఏర్పడాల్సిన ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన,ట్రైకార్ సంస్థ నుండి 2020 నుండి 23 వరకు రుణాల కొరకు యాక్షన్ ప్లాన్ ను విడుదల చేయలేదు.ఈ ప్రభుత్వం కూడా 2024-25 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్ ను ఇంతవరకు విడుదల చేయలేదు. రాష్ట్ర బడ్జెట్లో మాత్రం ట్రైకార్ కు ప్రతి ఏటా 360 కోట్లు కేటాయింపులు చేస్తా ఉన్నారు. నాలుగు సంవత్సరాల నుండి ఒక్క రూపాయి రుణాలు కూడా 1440కోట్ల రూపాయలను ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా రుణాలు మంజూరైన వేలాదిమంది గిరిజన లబ్ధిదారులు రుణాలు ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారు. 2020 - 21 సంవత్సరానికి చెందిన పెండింగ్ రుణాలను చెల్లించేందుకు ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో 219 కోట్ల రూపాయలను కేటాయించింది.ఈ రుణాలను క్లియర్ చేసేందుకు చెక్కులను సిద్ధం చేసి ఆరు నెలలు గడుస్తున్నా విడుదల చేయకుండా ఆర్థిక శాఖ కాలయాపన చేస్తున్నది. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐటిడిఏలో అవినీతి అక్రమాలు తీవ్రస్థాయిలో జరిగాయని మా దృష్టికి వచ్చాయి.సమగ్ర విచారణ జరపాలి.

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు 16 రకాల వాగ్దానాలను మేనిఫెస్టోలో చేర్చింది.వాటిలో ఏ ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదు. వాగ్దానాల అమలు కోసం గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గిరిజన సంఘాలతో సమావేశం జరపాలి. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో నాసిరకమైన భోజనాలు తిని ఫుడ్పాయిజన్ అయి గిరిజన బిడ్డలు పిట్టల్లా రాలిపోతున్నారు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడం,అవినీతి, అలసత్వం వల్లనే గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మృత్యువాత పడుతున్నారు. గిరిజన విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా వసతులు కల్పించడం లేదు.సరిపడా బాత్రూములు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత ఏడాదికాలంగా పెండింగ్ లో ఉన్న డైట్ చార్జీలు,స్కాలర్ షిప్ లను విడుదల చేయకుండా డైట్ చార్జీలు పెంచామనే పేరుతో గురుకుల పర్యటనలు చేస్తూ ప్రభుత్వం హడావిడి చేస్తున్నది.గత ఏడాదిన్నర కాలంగా పెండింగ్ లో ఉన్న 175 కోట్ల బెస్ట్ అవైలబుల్స్ పథకం నిధులను విడుదల చేయడం లేదు.ఈ పథకం కింద రెండువేల సీట్లను అదనంగా పెంచాలని గిరిజన అధికారులు ఆర్థిక శాఖ కు పెట్టిన ప్రతిపాదనను అంగీకరించకుండా ఆర్థిక శాఖా మంత్రి జాప్యం చేస్తున్నారు.



**రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తక్షణం క్రింది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి...**

1) గిరిజన సంక్షేమ శాఖకు తక్షణం మంత్రిని నియమించాలి.
2) గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేయాలి.
3) గిరిజన సంక్షేమ శాఖకు పూర్తిస్థాయి కమిషనర్ ను నియమించాలి.
4) జీఎస్టీ పేరుతో కోట్లది రూపాయల అవినీతి జరిగిందని మా దృష్టికి వచ్చింది.దానిపై విచారణ జరిపించాలి.
5) గిరిజన సంక్షేమ శాఖలోని ముఖ్యమైన విభాగాల్లో చాలా సంవత్సరాలుగా ఒకే దగ్గర తిష్ట వేసిన అధికారులను బదిలీ చేయాలి.
6) ట్రైకార్ లో చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న రుణాలను క్లియర్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రకటించిన 219 కోట్లను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలి.ఈ ఏడాది యాక్షన్ ప్లాన్ ను ప్రకటించాలి.
7) చాలా సంవత్సరాలుగా ఇన్చార్జీలుగా కొనసాగుతున్న 33 జిల్లాల డిటిడిఓ లను పూర్తిస్థాయిలో నియమించాలి.
8) గిరిజన గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో నాసిరకం భోజనం పెడుతున్న వార్డెన్లను తక్షణం సస్పెండ్ చేయాలి.కనీస వసతులను మెరుగుపరచాలి.
9) పెండింగ్ లో ఉన్న డైట్ చార్జీలు, స్కాలర్ షిప్ లు తక్షణ విడుదల చేసి,ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి.
10) బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లో భాగంగా గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 175 కోట్లను తక్షణం విడుదల చేయాలి.
11) ఆర్థిక శాఖ మంత్రి దగ్గర పెండింగ్ లో ఉన్న 2వేల బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సీట్లను త్వరగా అనుమతి ఇవ్వాలి.
12) మొత్తం డిపార్ట్మెంట్ పైన శాఖ వారీగా ఇంటర్నల్ ఆడిట్ జరిపి శ్వేత పత్రం విడుదల చేయాలి.



## వైకుంఠ ఏకాదశి సంధర్భంగా ప్రత్యేక పూజలు

- పురోహితులు గోపిశర్మ, పాండురంగశర్మ ఆద్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల కేంద్రంలో మరికల్ గ్రామ రామాలయంలో వైకుంఠ ఏకాదశి సంధర్భంగా పురోహితులు గోపిశర్మ, పాండురంగశర్మ ఆద్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు,చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ప్రవేశించి మొక్కులు చెల్లించుకున్నారు.

## నేటి నుండి జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్ లోని స్థానిక యం.ఆర్.హెచ్.ఎస్.గ్రౌండ్ గార్డెన్ నగర్ అల్లిపూర్ జహీరాబాద్ లో రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ 11 జనవరి న ప్రారంభించి 15 జనవరి 2025 వరకు ఐదు రోజుల పాటు క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇజ్రాయిల్ బాబి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .జిబి గార్డెన్ డే అండ్ నైట్ షార్ట్ బౌండరి క్రికెట్ టోర్నమెంట్ లో నియోజకవర్గ గ్రామాల క్రైస్తవ యువత క్రికెట్ జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో 32 టీంలు పోటీ పడుతున్నట్టు తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు పురస్కారంగా 55,555 రూపాయలు,ద్వితీయ బహుమతిగా 33,333 రూపాయలు ,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 3,333 రూపాయలతో పాటు మెమొంటో బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవరెండ్ జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు ఇజ్రాయిల్ బాబితో పాటు సభ్యులు జోన నరేష్,ఎ.ప్రవీణ్, లావన్, వింకుల్, నాతాన్,పవన్, ప్రవీణ్ జోన్స్,నవీన్ చింటూ, స్వరాజ్,బాబీ,కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



- ట్రాస్ వేసి ప్రారంభించినా రాజిరెడ్డి
- చౌడాపూర్ క్రీడాకారులను అభినందించిన మండల పెద్దలు



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో యూవజన సంఘాల నాయకుల, వ్యాపారవేతల,రాజకీయ నాయకుల సహాకారంతో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను చౌడాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి శుక్రవారం ట్రాస్ వేసి ప్రారంభించారు .క్రీడల పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను అభినం దించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ,ఆదిశగా ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని కోరారు.ఈ సందర్బంగా మండల పెద్దలు మాట్లాడుతూ. .యూవత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలతోపాటు చదువుల్లో ఉత్తమ ప్రతిభను చూపాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే ఆ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ముఖ్యంగా రోజు గంట సమయం పాటు నేటితరం యువత శారీరక శ్రమ,క్రీడలకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.గ్రామంలో గొప్పగా క్రీడల పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకుల పనితీరు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,మండల పెద్దలు పాల నర్సింలు,మఠం రాజశేఖర్ ,దాసు, సి.బంధయ్యా,బి.రాము,సలీమ్,మాజీ ఉపసర్పంచ్ శివ కుమార్,బి.వెంకటేష్,ముబీన్, గౌస్,అశోక్, కావాలి రాజు,శరత్, యూవజన సంఘాల నాయకులు ఆర్గనైజర్లు, క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నాడం జరిగింది.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా రోడ్లపై వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు

- పెద్దేముల్ ఎస్ఐ ఏ.శ్రీధర్ రెడ్డి
- రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వాహనాల తనిఖీ
- మైనర్ బాలురకు వాహనాలను నడపడానికి ఇవ్వరాదు
- మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు
- ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే క్రమంలో రోడ్లపై నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా,మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ ఏ.శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం మండల పరిధిలోని మారేపల్లి గేట్ సమీపంలో రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా పలు వాహనాలను తనిఖీ చేసి వాహనాల యజమానులు రోడ్డు భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా పెద్దేముల్ ఎస్ఐ ఏ.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు వాహనాలను నడిపే క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మైనర్ బాలురకు వాహనాలను నడపడానికి ఇవ్వరాదని,మద్యం తాగి వాహనాలను నడపరాదని హెచ్చరించారు.ముఖ్యంగా రోడ్లపై వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా,హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ లు జగన్, మురళి,వాహనాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా సంతోష రాజు నియామకం



**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బంట్వారం మండల మాజీ జెడ్పిటిసి సంతోషరాజు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా నియామకం కావడం జరిగింది.శుక్రవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా ఆమె పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సంతోష రాజు మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ పార్టీ కార్యకర్తగా నిత్యం ప్రజల మధ్య ఉంటున్న తనకు మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,మల్లికార్జున కర్గే,జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కాలంబ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్పీకర్ ప్రసాద్ కుమార్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్ పాఠశాలలో సంక్రాంతి పండగ సందర్బంగా విద్యార్థులకు ముగ్గుల ఫోటీలు



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోనీ లిటిల్ స్టార్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్ర కాంత్ గౌడ్ తెలిపారు. శనివారం నుండి పాఠశాలకు సెలవులు ఉండడంతో విద్యార్థినులు పాఠశాలలో ముగ్గులు వేసి బహుమతిని పొందారు.ఈ ముగ్గుల పోటీల ను మహిళ ఉపాధ్యాయిని లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఉపాధ్యయులు విద్యార్థులకు అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ..వారికీ కొన్ని సలహాలు సూచించారు.విద్యార్థులు పండుగ సందర్బంగా వారు గాలి పటాన్ని ఎగువేశేటప్పుడు కొన్ని జాగ్రత్త లు పాటించాలని చైనా మంజ దరాన్ని, వాడవద్దని,అలాగే బిల్డింగ్ లపై ఎక్కరాదని,విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని,పిల్లలకు సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయుడు

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఈ నెల 7వ తేదీ నుంచి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని తక్కువ ఖర్చు మరియు ఖర్చు లేని బోధనోపకరణాలను రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా ప్రయోగాలు ప్రదర్శించగా ఈ నెల 21 నుండి పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా అభయ్ రాజ్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి,చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము,జగిత్యాల జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు,తదితరులు అభినందించారు.



# హేమశ్రీ సిల్వర్ మార్చంట్ షాప్ లో రాత్రిలో దొంగతనం



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డిచ్ పల్లి ఎస్ఐ షరీఫ్ వివరాల ప్రకారం డిచ్చుపల్లి బస్టాండ్ ఎదురుగా గల హేమాశ్రీ సిల్వర్ మార్చంట్ షాప్ షట్టర్ ను రాత్రి వేళలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి షాపులో ఉన్న వెండి గొలుసులు,వెండి దీపాంతాలు ,వెండి చెమ్మాయిలు, వెండి కుంకుమ భరణి లను, ఎత్తుకెళ్లారు దాదాపు వీటి విలువ 800 గ్రాముల వెండి దొంగతనం చేశారని షాప్ యజమాని శ్రీరాముల లక్ష్మీనరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ షరీఫ్ తెలిపారు.

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మండలం శాఖ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శుక్రవారం నాడు మండల కేంద్రంలో పిఆర్ టియు టీచర్స్ యునియన్ క్యాలండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.మరియు పీఆర్ టియు అధ్యక్షులు పట్లోళ్ల అరుణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి దండు రమేష్, మల్లయ్య,మల్లేశం,సంతోష్ రాణి,నాగేశ్వర్, మదన్,వీరేశం,ఎస్తేరు, ప్రభు,రాందాస్,రవి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీమన్నారాయణుని ఉత్తర ద్వార దర్శనం



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి ఉత్తర ద్వారం ద్వారా శ్రీమన్నారాయణ స్వామి వారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీమన్నారాయణ దర్శనం చేసుకున్నారు.శుక్రవారము రోజున విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం, మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో,జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పాలేరులో శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.ఆలయ అర్చకులు సంపత్ కుమార్ భట్టార్, స్వామీనాథ్ అయ్యవారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం స్వామి వారని గరుడ వాహనంపై వీధుల్లో ఊరేగించారు. ధనుర్మాసం సందర్భంగా 13వ తేదీ సోమవారం ఉదయం నాయక్ గూడెం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణం వైభవంగా జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకులు సంపత్ కుమార్ భట్టార్ కోరారు.

## ముగ్గుల పోటీల్లో మొదటి విజేతగా నిలిచిన నాయకన్ గూడెంకు చెందిన రావుల శిరీష



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ముగ్గుల పోటీల నిర్వహణ అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు మొదటి బహుమతి సాధించిన నాయకన్ గూడెంకు చెందిన శిరీష,ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి,సతీమణి శ్రీలక్ష్మి,మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి,దామోదర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ చెన్నామోహన్,భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశా అనుసారంతో సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలో శుక్రవారం సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను సాయిరి నర్సయ్య 60వేలు, దర్శనం రవళి 60వేలు,సయ్యద్ జెబు నిషా 18,500, చింతపండు రాధా 13 వేల చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి అనంతరం వారు మాట్లాడుతూ..నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది అని రవి అన్నారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామడుగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విడిసి కమిటీ సభ్యులు కుందేళ్ళ శ్రీనివాస్, కిష్టారెడ్డి,బాకారం రమేష్,రజాక్ , గోగురు సాయిలు,బాకారం సంతోష్,గంగారం,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ మరికల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్దార్థులు, కలెక్టర్గా నిహారిక, డిఈఓగా సోను, ఎంఈఓగా మనోజ్ కుమార్ రెడ్డి, హెడ్మాస్టర్ గా హాసిని,అయ్యారు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా అయి పాఠ్యాన్ని బోడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ, ఎంఈఓ రామచంద్ర, జిహెచ్ఎం భాగ్యవతి, ఉపాధ్యాయుల బృందం,పాఠశాల విద్యార్థులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాలల్లో సంక్రాంతి పండుగ సంబరాలు



- గాజీపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా మకర సంక్రాంతి సంబురాలు
- స్వామి వివేకానంద పాఠశాలలో గాలిపటాలనీ ఎగరేసిన విద్యార్థులు
- పాఠశాలల్లో విద్యార్థులకు రంగోలి ముగ్గుల పోటీలు సెలవుల చివరి రోజు పాఠశాలల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన విద్యార్థులు
- ఈనెల 11 నుంచి 17 వరకు పాఠశాలలకు మకర సంక్రాంతి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు శుక్రవారం మకర సంక్రాంతి పండుగ సంబరాలను ముందస్తుగా ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ నెల 11 నుండి 17వ తేదీ వరకు ప్రభుత్వం పాఠశాలలు,కళాశాలలకు సంక్రాంతి సెలవులను ప్రకటించడంతో ముందస్తుగా ఆయా పాఠశాలల్లో మకర సంక్రాంతి సంబరాలను ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని గాజీపూర్ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలలో మకర సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు.మకర సంక్రాంతి సంబరాలలో భాగంగా చిన్నారులకు భోగి పండ్ల తలంబ్రాలు పోశారు.అనంతరం విద్యార్థినీలకు రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించారు.విద్యార్థిని,విద్యార్థులు ఉల్లాసంగా,ఉత్సాహంగా గాలిపటాలను ఎగుర వేసి సంబర పడిపోయారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం...!




- జహీరాబాద్ అసెంబ్లీ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి
- జిల్లా డిసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముల్తానీ



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో శుక్రవారం నాడు ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా చివరి లీగ్ జరిగింది.జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పారిశ్రామికవేత్త కె.ప్రసాద్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.ముల్తానీ, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కె.ప్రసాద్ రెడ్డి, ఎండి.ముల్తానీ,లు మాట్లాడుతూ..ఇంతచక్కటి టౌర్నిని నిర్వహించి దేశం నలుమూలల నుంచి క్రీడాకారులను రప్పించి ఇక్కడ ఆడించడం హర్షించదగ్గ పరిణామం అని, కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి,ఇందులో అన్ని పార్టీల వారిని భాగస్వామ్యం కల్పించి స్థానిక యువతను ఖిజర్ యఫై ను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ముఖ్య అతిధులు కె.ప్రసాద్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ, చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదుతో పాటు ట్రాఫీతో పేస్ బౌలర్ లోకేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత,అదం యఫై,అబుద్ యఫై, అబ్దుల్ సమద్,అబ్దుల్ సమి, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త,మొయిజుద్దీన్ లష్కరి,వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ,మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ,రాకేష్ పబ్బతి, ప్రకాష్ మనియార్ పల్లి,తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రైతు సంఘంల ఆధ్వర్యంలో రైతు దీక్ష

- రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ దీక్షకు మద్దతుగా
- మండల కేంద్రంలో రైతు దీక్ష



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండల కేంద్రంలో రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ కు మద్దతుగా శు క్రవారం సీపిఎం, తెలంగాణ రైతు సంఘంల ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వల్ల వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షేమంలో నెట్టబడుతున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి దేశంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం చేసే రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని,అలానే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలానే 46 రోజుల నుండి వ్యవసాయ పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనేరీ లో 46 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్(రాజు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి ,రమణారెడ్డి, వెంకటేశ్వ రరావు, గన్య నాయక్, పాపయ్య, బడేటి శీను ,ఉపేందర్, మాధవరావు,రవి,వెంకన్న, కట్టా రంగయ్య ,రాధాకృష్ణ, వెంకటయ్య,రూప్లా నాయక్,నవీన్, సంఘీ భావంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య, వీరయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆ శక్తి ఆకలికే..?

నాడు...
నేరం నాది
కాదు ఆకలిదన్నా...

నేడు...
ప్రగతికై
పరుగులు తీసే...
అభివృద్ధి వైపు
అడుగులు వేసే...
ఆలోచనలను మార్చే శక్తి
ఒక్క"ఆకలికే" ఉందంటారు

నాడు...
అగాధమౌ
జలనిధిలోన
ఆణిముత్యమున్నట్లే...
శోకాల మరుగున దాగి
సుఖముందని ఓ సుకవి అన్నట్లు

నేడు...
మన జీవితాల్ని మార్చేశక్తి
తగిలే ఎదురు దెబ్బలకు...
తలపై పడే పిడుగులకు...
బుసలు కొట్టే సమస్యలకు...

చుట్టు ముట్టే సునామీలకు...
మదిలోని వ్యధలకు బాధలకు...
ఆవేదనలకు...ఆక్రందనలకు...
ఉందంటే నమ్మక తప్పదురా నరుడా...



రచన.
"కవి రత్న"
"సహస్రకవి"
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్...
9110784502

# ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం ను వెంటనే అమలు చేయాలి





- రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణ మాఫీ చేయాలి
- కౌలు రైతులకు,రైతు కూలీలకు పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలి

**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండల కేంద్రము లోని తహశీల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ పి మురళికి మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతుల సమస్యలు వివరించి,వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్పందించి పరిష్కరించాలి అని చెప్పటం జరిగింది.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానీ పోస్టల్ లో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి గత 13 నెలలుగా రైతన్ననికి తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల పక్షాన రైతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా చేయు విజ్ఞప్తి.. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీని అధికారులకి రాగానే అమలు చేస్తామని చెప్పి సంవత్సరం పాలన పూర్తయిన నేటికీ 50% మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం విచారకరం విడతల వారీగా ఇప్పటికీ ఎవరికి పాక్షికంగా రుణమాఫీ చేసి సమగ్ర రుణమాఫీ చేశామని ప్రకటించడం విడ్డూరం రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్,రబీ కలుపుకొని ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామని మ్యానీ పోస్టల్ లో పేర్కొని నేటి వరకు ఖరీఫ్ కు విడుదల చేయాల్సిన పెట్టుబడి సహాయాన్ని విడుదల చేయలేదు.రైతు భరోసా విషయంలో కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను వంచిస్తున్నది రైతు భరోసాను కౌలు రైతులకు సైతం వర్తింప చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా ఇంతవరకు ఎటువంటి కార్యచరణ చేయలేదు వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామన్న ప్రభుత్వం ఆ ఊసే మరిచింది. రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే సమగ్ర పంట బీమా పథకాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర పాలన గడుస్తున్నా నేటి వరకు పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతు సంఘానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తేవాకపోవడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం మ్యానీ పోస్టల్ అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇచ్చి రైతాంగానికి అండగా నిలబడతామని చెప్పిన కాంగ్రెస్ అధికారులకు వచ్చిన తర్వాత కేవలం వడ్లకు మాత్రమే ఇస్తామని అందులో సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని రైతన్నని మోసం చేసింది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నారు.

### రైతుల పక్షాన బిజేపి డిమాండ్లు

- ఎటువంటి అంశాలు లేకుండా మ్యాని పోస్టల్ లో పేర్కొన్న విధంగా రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలి.
- కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా ఎకరాలకు 15000 వెంటనే విడుదల చేయాలి.
- రైతు భరోసాను కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి.
- మ్యాని పోస్టల్ లో పేర్కొన్న విధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 వెంటనే చెల్లించాలి.
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతన్న ఆదుకోవాలి.

మ్యాని పోస్టల్ లో పేర్కొన్న విధంగా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలి.ఇట్టి కార్యక్రమంలో యువజన విభాగం మహేందర్ నాయక్,మంద చంద్ర శేఖర్ గౌడ్,బద్దం వెంకట్ రెడ్డి,దాసరి దుర్గయ్య యాదవ్,పిట్టల వేణు ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.



# కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈరోజు కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ పోటీలో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేయడం జరిగింది.మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 4000 రూపాయలు,మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లో ఇవ్వడం జరిగింది.సతీష్ రెడ్డి మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో మెరిసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.పాల్గొన్న వారికి కూడా శు భాకాంక్షలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి.సంజీవరావు,మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్,సంధ్య, రేష్మ, మాకడూమ్ బాయ్,నజీర్ బాయ్,దేవ సహాయం రవి,బిజెపి లక్ష్మి,బాబురావు,శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్,రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ,ఆర్కే చౌదరి,కళ్యాణ్, దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా మారుమోగిన ఆలయాలు

- సిరికొండ మండలంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా కిక్కిరిసిన ఆలయాలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండల కేంద్రంలో గల కొండ గృహాలో ఉన్న పురాతనమైన శ్రీ శేష సాయి లక్ష్మీనారాయణ స్వామి మందిరంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని చుట్టుపక్క గ్రామాల భక్తులు అత్యధికంగా తరలివచ్చి దండాల నాగరాజు పంతులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.గురు గోవింద దాస్ ఇస్కాన్ నిజామాబాద్ ద్వారకా నగర్ గారిచే భక్తులకు వైకుంఠ ఏకాదశి విశిష్టతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు దండాల నాగరాజు పంతులు,గురు గోవింద దాస్ ఇస్కాన్,ఎల్ఐసి దాస్,బైరి నాగేష్,డాక్టర్ రవి,మాద రాజేశ్వర్,డాక్టర్ లింబాద్రి,మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.





# స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్

**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం బంట్వారం మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో రాబోయే 12వ తారీకు నా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా,స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద చూపిన మార్గంలోని నేటి యువత నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ పసుపుల వెంకటేశం,పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్ ఆర్.రవీందర్ రావు,సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సిరికొండ తహసిల్దార్ ఆర్.రవీందర్ రావు మరియు ఇంచార్జ్ ఎంఈఓ రాములు నాయక్,పాఠశాల పరిసరాలను తనిఖీ చేశారు. అనంతరం వంట రూమ్,స్టాక్ రూమ్,రిజిస్టర్ తనిఖీ చేసి విద్యార్థులతో మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వన్డే కూరలలో పులుపు తక్కువ వాడాలని వంట చేసేవారికి సూచించారు. పిల్లలకు పౌష్టికమైన ఆహారం అందించాలని అలాగే కుళ్ళిపోయిన కూరగాయలు ఉంటే తీసివేసి మంచి కూరగాయలతో భోజనం అందించాలని వంటవారిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్.రవీందర్ రావు, ఎంఈఓ రాములు నాయక్,పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ బేగం,విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# కెమిస్ట్రీ విభాగంలో గణేష్ బాబు బాతుల కు డాక్టరేట్ ప్రధానం



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి గణేష్ బాబు, బాతుల డాక్టర్ వాసం చంద్రశేఖర్, అసోసియేట్ ప్రొఫెసర్, పర్యవేక్షణలో ప్రిపరేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో స్ట్రక్చర్ డ్ మిక్షుడ్ మెటల్ ఆక్సైడ్ క్యాటలిస్ట్ ఫర్ ఎరోబిక్ యాక్సిడేషన్ ఆఫ్ ఆల్కల్స్ అండ్ కండెన్స్ ఆఫ్ ఆడేయిడ్స్ అనే అంశంపై పరిశోధన జరిపారు. శుక్రవారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినల్ జేఎన్టీయూ హైదరాబాద్ ఆచార్య డి.అశోక్,హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథం పై విస్తృతమైన,విఫలమైన ప్రశ్నలు లేవనెత్తినారు.ఎక్సటర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో ఎక్సటర్నల్ ఎగ్జామినర్ పరిశోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు.ప్రధానంగా ఈ పరిశోధనలో సేంద్రీయ రసాయనాల తయారీలో పర్యావరణహిత ఉత్ప్రే రకాలపై పరిశోధన చేశారు.గణేష్ బాబు, అందించిన జవాబులకు బహిరంగ మౌఖిక పరీక్షకు హాజరైన ఆచార్య అశోక్ సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్డీ డిగ్రీ ప్రధానానికి ఆమోదం తెలిపారు.ఈ పరిశోధన కొరకు జరిగిన ప్రయోగంలో రుజువైన ఫలితాలతో రాసిన మూడు వ్యాసాలు ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ ప్రమాణాలున్న అత్యధిక ఇంపాక్ట్ ఫ్యాక్టర్ కలిగిన జర్నల్స్ ప్రచురించడం,ఈ పరిశో ధనకు మరింత గుర్తింపు వస్తుందని ఎక్సటర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ అశోక్, పరిశోధకుడిని అభినందించాడు,తన పరిశోధ ్నకు సహకరించిన సౌత్ ఆఫ్రికా యూనివర్సిటీ ఆఫ్క్వాజులు నేటాల్ చెందిన ప్రొఫెసర్ జొన్నలగడ్డ శ్రీకాంత్ బాబు,కు పరిశోదక విద్యార్థి శ్రీధర్,ఎంతో రుణపడి ఉన్నానని పేర్కొన్నారు.ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు ఫార్మసిటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ వాసం చంద్రశేఖర్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ మరియు సైన్స్ డీన్ ఆచార్య సిహెచ్ ఆరతి,కంట్రోలర్ ఆచార్య అరుణ,డాక్టర్ బోయపాటి శిరీష, పర్యవేక్షకులు డా.సత్యనారాయణ రెడ్డి,డాక్టం ్.ప్రసన్న శీల,కాంటాక్ట్ అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు

- కూసుమంచిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి
- ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి .అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి లక్ష్మి రెడ్డి,హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి,తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా వైకుంఠ ఏకాదశి



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రసిద్ధ పురాతన వెంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఏకాదశి పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామికి,గురుడ సేవ, ప్రత్యేక పూజలు చేశారు.ఉత్సవాలలో భాగంగా గత మూడు రోజులుగా వెంకటేశ్వర స్వామికి ఉత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. శుక్రవారం వైకుంఠ ఏకా దశి సందర్భంగా వందలాది మంది భక్తులు ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం నుండి భక్తులు ఉత్తర ద్వారం వద్ద భారీ సంఖ్యలో బారులు తీరారు. సాయంకాలం స్వామి వారిని పల్లకి సేవ,రథోత్సవం కార్యక్రమాన్ని ప్రధాన పురవీధుల గుండా భజనలతో భక్తిశ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహించారు. అర్చకులు ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ..ఏకాదశి పండుగ ఎంతో ప్రాముఖ్యమైనదని పవిత్రమైనదని శ్రీమహావిష్ణువు ఏకాదశి రోజు దేవతలు దర్శించుకుంటారని,ఈరోజు స్వామివారిని దర్శించు కుంటే సకల జనులకు శుభం కలుగుతుందని మహా విష్ణు అనుగ్రహం ఉంటుందని, ఎంతో పుణ్యమని తెలిపారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో సీఐ రేణుక,టిపిపీస్ మాజీచైర్మన్ బిక్షపతి, రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్,తో పాటు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



స్నేహిత
ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
శనివారం । హైదరాబాద్
11.01.2025
expresstelugudaily.com

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం





**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఎ.సాయి చరణ్,వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఎఎంసి డైరెక్టర్లు కండెం సుజాత, శేఖర్, వంశీ,జాపార్,కిషన్ రాథోడ్, మల్లరెడ్డి,రైకోడ్ నర్సింహులు,శంకర్ పటేల్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎ.సాయి చరణ్ మాట్లాడుతూ..రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దళారులను ఆశ్రయించి మొసపోవద్దని ప్రభుత్వ మద్దతు ధర కు మార్కెట్ లో కొనుగోలు చెస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్వర్ పిఏసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ ,వీర్ శేట్టి, అశోక్,ఎడిఎ బిక్షపతి,కాంగ్రెస్ నాయకులు ఉగ్గేల్లి రాములు,ఖాజా మీయ తదితరులు పాల్గొన్నారు.



## రావి ఆకుపై పోతుల సంగారెడ్డి చిత్రం పట ఆవిష్కరణ

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మనూర్ మండల అధ్యక్షులు సుభాష్ రావు పాటిల్ మరియు యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ సంయుక్తంగా పుల్కుర్తి గ్రామంకి చెందిన మాజీ ఎంపిటిసి పోతుల సంగారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మనూర్ మండల అధ్యక్షుడు సుభాష్ రావు పాటిల్, మరియు యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ ,మాట్లాడుతూ..ప్రజల కోసం నిత్యం పోరాడే వ్యక్తి ప్రజల గురించి తపించే వ్యక్తి అని అన్నారు.సమయానికి స్పందించే గుణం..సమస్యను చేదించే నైజం..నిగర్వ చిరునవ్వు..నిస్వార్థ కార్యశీలుడు అని అన్నారు. ఆపత్కాలంలో ధైర్యం నింపే ధీశాలి...పేదల కష్ట దుఃఖాలలో వెన్నుండే స్నేహశీలి...సహకారానికి నిలువుటద్దం...ఆత్మీయ పలకరింపులో మకరందం అయిన సేవలు గుర్తించి పుట్టినరోజు సందర్భంగా లిప్ ఆర్టిస్టు గుండు శివకుమార్ రావి ఆకుపై చిత్రపటాన్ని గీసి ఫ్రేమ్ బహుమతిగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతుల సంగారెడ్డి కుమారుడు పోతుల మహిపాల్ రెడ్డికి అందజేసి నా చేత ఆవిష్కరించడం గొప్ప సానుభూతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి,ఇనందార్ మాలిక్, రాములు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లొట్టపీసు కేసులో కెటిఆర్ అరెస్ట్ అయితే..?

- పార్టీని ముందుకు తీసుకెళ్లేదెవరో..
- పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ ఇదే
- పెద్దాయన ఫామ్‌మౌజ్ వీడి వస్తారా అన్నది అనుమానమే

**హైదరాబాద్,జనవరి10(ఆర్ఎన్ఎ):** బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి తమ సానూభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ేవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతే÷–స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని ముమ్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు.

## స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి




- నారాయణఖేడ్ ఎస్ఐ శ్రీశైలం

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రతి ఒక్కరు విద్యార్థులు స్వామి వివేకానందన స్పూర్తిగా తీసుకొని వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ ఎస్ఐ శ్రీశైలం విద్యార్థులను కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 162 వ స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ స్వామి వివేకనంద జీవిత చరిత్రను స్పూర్తిగా తీసుకొని వాళ్లు జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఉపయోగించుకోవాలని బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని అన్నారు.ఏబీవీపీ పట్టణ సంయుక్త కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ..దేశ సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై యువతపై ఎంతగానో ఉన్నదన్నారు అదేవిధంగా యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానందను స్పూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. భారతీయ సాంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. మనలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను దేశం కోసం సమాజం కోసం వినియోగించాలని కోరారు.అదేవిధంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు నర్సింలు,సత్యం సార్,జిల్లా కన్వీనర్ రాజు,ఏబీవీపీ కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా పల్లవి స్కూల్ మూడవ వార్షికోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు
- సంబరంగా ఆడి పాడిన విద్యార్థులు

**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూకట్ పల్లిలోని పల్లవి స్కూల్లో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫిజియోథెరపిస్ట్ గంప నాగేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పైనే ఉందని అన్నారు. స్కూల్లో కేవలం పాఠాలు మాత్రమే ఉపాధ్యాయులు చెప్తారని భవిష్యత్తులో ఎలా ఎదగాలనేది తల్లిదండ్రులే నేర్పించాలని సూచించారు.పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడు తల్లిదండ్రులు వారి పట్ల ఎలా వ్యవహరిస్తారో పెద్దయ్యాక తల్లిదండ్రుల పట్ల కూడా పిల్లలు అలానే వ్యవహరిస్తారని గుర్తు చేశారు.విద్యార్థుల్లో చదువు తోపాటు మేధో శక్తిని పెంచే కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశానికి ఉపయో గపడే గొప్ప వ్యక్తులుగా ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ వార్షికోత్సవంలో చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లేష్ దోళ్ల,డైరెక్టర్ రవి చంద్ర దోళ్ల ప్రిన్సిపల్ రాధిక పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.






## రామాయణం నాటకం వేసిన పాఠశాల విద్యార్థులు

- చక్కటి సంగీతం,అద్భుతమైన నటనతో ఒదిగిపోయిన చిన్నారులు

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటగిరి నందు పాఠశాల విద్యార్థులు శుక్రవారం రామాయణం నాటకం వేశారు.ఈ నాటకంలో విద్యార్థులు రాముని జననం నుండి పట్టాభిషేకం వరకు కొనసాగే ఆయా వృత్తాంతాలను ఆహుతులను కట్టిపడేసే విధంగా ప్రదర్శనలు చేశారు.నాటకంలోని ఆయా వృత్తాంతాలలోని వివిధ పాత్రలను చిన్నారులు సాంప్రదాయ వేషధారణలతో ఆయా పాత్రలో నిమగ్నమైన తీరు అద్భుతమైన ఘట్టంగా నిలిచింది.చక్కటి సంగీతం,సన్నివేశాలు,పిల్లలు అద్భుతమైన ప్రదర్శనతో రామాయణం నాటకం వీక్షకులను కట్టి పడేసింది. పిల్లలను చదువుకే పరిమితం కాకుండా సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా పిల్లల చేత నాటకాలు ప్రదర్శించేటట్లు చేసిన పాఠశాల సిబ్బందికి గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.



## సంక్రాంతి సంబరాలు జరుపుకున్న కిడ్స్ పార్క్ స్కూల్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంక్రాంతి సంబరాలు జరుపుకున్న కిడ్స్ పార్క్ స్కూల్ సిరికొండ మండలంలో గల కీట్స్ పార్క్ స్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ ,బీసీ సెల్ జనరల్ సెక్రటరీ గ్యమ శోభన్ విచ్చేసి ఈ కార్యక్రమంలో పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం గాలిపటాలను ఎగురవేసి ఆనందంగా ఒకరినొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చివరన భోగి మంటలు చేసి నృత్యాలతో పిల్లలు ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాల మధ్య ఆనందంగా జరుపుకోవాలని పండగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారనీ. మొదటి రోజు భోగి,రెండవ రోజు మకర సంక్రాంతి,మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటానీ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సయ్యద్ అసిఫ్,పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తొక్కిసలాట బాధితులకు వైకుంఠ దర్శనం

- కుటుంబ సభ్యులుతో కలసిపి 52మందికి దర్శన భాగ్యం
- సిఎం చంద్రబాబు ఆదేశాలతో చర్యలు తీసుకున్నట టిటిడి

**తిరుమల,జనవరి10(ఆర్ఎన్ఎ):** తిరుపతి తొక్కిసలాట బాధితులకు టిటిడి అధికారులు శ్రీవారి ప్రత్యేక దర్శనం కల్పించారు . సీఎం ఆదేశాల మేరకు క్షతగాత్రులకు టీటీడీ వైకుంఠ ద్వార దర్శనం చేయించింది. తొక్కిసలాటలో గాయపడి.. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వారందరికీ ఈ అవకాశం కల్పించారు. తొక్కిసలాట బాధితులతోపాటు వాళ్ల కుటుంబసభ్యులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం చేయించింది. మొత్తం 52మందికి వైకుంఠ ద్వార ప్రత్యేక దర్శనం కల్పించారు. సీఎం చంద్రబాబు, మంత్రుల పరామర్శ సమయంలో తిరుపతి తొక్కిసలాట బాధితులు ఇదే కోరుకున్నారు. తమకు వైకుంఠ ద్వార దర్శనం చేయించి.. ఇంటికి పంపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వారికి ఆ వెసులుబాటు కల్పించారు. క్షతగాత్రులు కోరిన మేరకు మొత్తం 52మందికి టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శనం చేయించారు. తిరుపతి స్విమ్స్‌లో ఇంకా 16మంది తొక్కిసలాట బాధితులకు చికిత్స కొనసాగుతోంది. క్షతగాత్రుల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది. డిశ్చార్జ్ అయిన 33మందికి 2లక్షల రూపాయల చొప్పున పరిహారం కూడా అంజేయ నున్నారు. బాధితులను ఇంటికి చేర్చే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంది. మరోవైపు తిరుపతి తొక్కిసలాటలో మరణించిన భక్తుల మృతదేహాలను వాళ్లవాళ్ల స్వస్థలాలకు తరలిస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత డెడ్‌బాడీస్‌ను కుటుంబసభ్యులకు అప్పగించారు. తిరుపతి తొక్కిసలాటలో ఉమ్మడి విశాఖకి చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు. నలుగురిలో లావణ్య, శాంతి, రజనీది విశాఖకాగా.. నాయుడుబాబుది నర్సీపట్నం. నలుగురి మృతదేహాలనూ.. వాళ్ల స్వగృహాలకు తరలించారు. మృతదేహాలు చూసి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా తిరుమలలో శుక్రవారం టీటీడీ పాలక మండలి అత్యవసర సమావేశం కానుంది. తొక్కిసలాట మృతుల కుటుంబాలకు పరిహారంపై తీర్మానం చేయనుంది. సాయంత్రానికి పరిహారం చెక్కులు అందించే యోచనలో ఉంది టీటీడీ బోర్డు. వైకుంఠ దర్శనాలు మూడురోజులకే పరిమితం చేయాలా.. మిగిలిన వారం రోజులకు టికెట్లు ఇవ్వాలా? అన్న అంశంపై అత్యవసర సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com